
బాధితుడికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

'సీఎం సహాయనిధి' పేదలకు వరం

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 25 : పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం వరమని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అయిజ మండలంలోని పార్థిపురం గ్రామానికి చెందిన దేవికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.21వేల చెక్కును బాధిత కుంటబ సభ్యులకు శుక్రవారం అలంపూర్ చౌరస్తాలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో దవాఖానలో వైద్యం చేయించుకున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు తొలుగుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు కిశోర్, వావిలాల రంగారెడ్డి, రఘురెడ్డి, గోపాల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

వేతనాలను పెంచాలని హైదరాబాద్ ప్రజా భవన్‌కు వెళ్తున్నకొత్తకోట కార్మికులు

కొత్తకోట, ఏప్రిల్ 25 : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్‌లో భాగంగా శుక్రవారం కొత్తకోట గ్రామ పంచాయతీ కార్మికులు ప్రజా భవనానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్‌లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రూ.18 వేలుచెల్లించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు నెల నెల వేతనాలు చెల్లిస్తామని ప్రకటించినా, నెలల తరబడి వారి వేతనాలను వాయిదా వేస్తూ పెండింగ్‌లో పెట్టారన్నారు.

కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు హనీప్, రాములు, నారాయణ, పుల్లయ్య, శారదమ్మ, శాంతమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లాలకు మోటర్లు బిగిస్తే కేసులు

- ఒకే గ్రామంలో 150మందికి నోటీసులు

జిల్లెడదిన్నెలో నోటీసులను అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి

వడ్డేపల్లి, ఏప్రిల్ 25 : మండలంలోని పలు గ్రామాల్లో మిషన్‌భగీరథ తాగునీటి పైపులకు వాల్స్ తీసివేయడం, పైపుల సైజులు పెంచడం, మోటర్లు బిగించడం లాంటి సమస్యలతో అన్ని ఇండ్లకు తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో మండలంలోని రామాపురంలో ఎంపీడీవో రామకృష్ణ ఆదేశాల మేరకు ఏఈ వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ మిషన్ భగీరథ వాటర్ సరఫరా సమస్యలపై శుక్రవారం గ్రామంలో తిరిగి విచారణ చేపట్టారు. మోటర్లు వాడుతున్న వారికి, వాల్స్ తీసి వేసిన 150మందిని గుర్తించి వారికి నోటీసులు అందజేశారు. వారు మరోసారి తప్పుచేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అలాగే జిల్లెడదిన్నెలో పంచాయతీ కార్యదర్శి అశోక్, ఏఈ వంశీకృష్ణ, ఎంపీవో ప్రవీణకుమార్‌రెడ్డి పోలీసులతో కలసి వెళ్లి తెల్లవారు జామునే గ్రామానికి వెళ్లి తాగునీటి కుళాయిలను పరిశీలించారు. మోటర్లు వేసుకున్న 16 మందికి, పైపులను పెంచి వాల్స్ తీసేవేసిన పది మందికి నోటీసులను అందజేశారు.

మోటార్లు వినియోగిస్తే రూ.5వేలు జరిమానా

మానవపాడు, ఏప్రిల్ 25 : నల్లాలకు మోటార్లు వినియోగించి నీటిని లాగితే రూ.5వేల జరిమానా విధిస్తామని ఏఈ రాఘవేందర్ గ్రామస్తులను హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏఈ రాఘవేందర్‌లు శుక్రవారం అమరవాయి గ్రామంలో పర్యటించి ఒక్కో ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి తాగునీటి కుళాయిలకు మోటర్లు వేసిన వాటిని తొలగించారు. విద్యుత్ మోటర్లు వాడుతున్న వినియోగదారులకు ఒక్కొక్కరికి రూ.5వేల జరిమానా విధిస్తూ నోటీసులు కూడా జారీ చేశారు. అక్రమంగా నీటి వాడకానికి పాల్పడితే జరిమానా తప్పదని హెచ్చరించారు. సరిపోయే నీరువస్తే మేమెందుకు మోటార్లు వేసుకుంటామని, మోటర్లు లాక్కొని పోవడం, రూ.5వేల జరిమానా విధించడం సరికాదని కొంతమంది గ్రామస్తులు అధికారులతో వాదించారు.

108,102 వాహనాల తనిఖీ

అలంపూర్ చౌరసా,ఏప్రిల్ 25 : తెలంగాణ రాష్ట్ర ఫ్లీట్ హెడ్ గిరీశ్‌బాబు శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఉన్న 108 ,102 వాహనాలను తనిఖీ చేశారు ఈ తనిఖీల్లో గద్వాల అంబులెన్స్ రికార్డులు, అంబులెన్స్ పరికరాల పనితీరును పరిశీలించారు. అలాగే అమ్మ ఒడి వాహనాన్ని పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ గర్భిణులకు సకాలంలో సేవలు అందించాలని, వాహనాల నిర్వహణ కూడా బాగా చూసుకోవాలని సూచించారు. తనిఖీల్లో రవికుమార్, రత్నమయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

MISSING
★ G. GOVARDHANRAO, Lost phone diary having his name. If found call on Cell No.9347964423.
NT-MBNR

CHANGE OF NAME
★I, SUNITHA DEVI JANUMPALLY, W/o. Janumpally Rama Krishna Reddy, R/o. 9-60/1, Marlu, Christian pally Road, Mahabubnagar-509 001, T.S. Changed My Name as "JANUMPALLY SUNITHA, W/o. Janumpally Rama Krishna Reddy" for all purposes.
NT-336435

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రజతోత్సవ సభకు దండులా కదలాలి

అయిజ, ఏప్రిల్ 25 : ఈనెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్ రామ దండు అశేష సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాలతోపాటు, మండలంలోని ఉప్పల క్యాంపులో ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్ శ్రేణులు ఇంటికొకకు చొప్పున పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సత్యన్న, లతీఫ్, రాజు, ఈరన్న, సాయన్న, వెంకటన్న, గౌరన్న, శ్రీను, అరుణ్, చిన్న తిమ్మ లు, బాలు, తులసి గౌడ్, భీమన్న, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎం సురేశ్ కోరారు. శుక్రవారం రాత్రి అయిజ పట్టణంలోని భరత్‌నగర్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్లను మాజీ మున్సిపల్ చైర్మన్ దేవన్నతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం యావత్తు దేశమే ఎదురుచూస్తుందన్నారు. ఇంటికొకరు చొప్పున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరిచిపోలేనిదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహులు, నాయకులు మల్లయ్య, అంజిబాబు, మౌల, మల్లిఖార్జున్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సభకు భారీగా తరలిరావాలి

పెద్దమందడి, ఏప్రిల్ 25: ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పానుగంటి సురేశ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారులపై ఉన్న బ్రిడ్జిలపై శుక్రవారం తానే వాల్ పెయింటింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఎండగట్టేందుకు, ప్రజలకు దిశానిర్దేశాన్ని ఈ సభలో చేయనున్నట్లు చెప్పారు. ఈ సభతో రాజకీయ ముఖచిత్రమే మారబోతుందని, తెలంగాణ ప్రజల సభ , తెలంగాణ కుటుంబ పార్టీ సభ గౌరవ కేసీఆర్ , సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిల పిలుపు మేరకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలని వాల్‌పెయింటింగ్ వేస్తున్న జిల్లా నాయకుడు సురేశ్‌కుమార్

అయిజ పట్టణంలో సభ పోస్టర్లను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సభా స్థలంలో మండల బీఆర్ఎస్ నాయకులు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 25: ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ స్థలాన్ని శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, సామ్య నాయక్ వెళ్లి సభ స్థలంలో ఏర్పాట్లను పరిశీలించారు. సభ స్థలానికి వచ్చే నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఖిల్లాఘణపురం మండలం నుంచి సభకు భారీగా తరలిరావాలని మండల నాయకులు, మాజీ మంత్రి పిలుపునిచ్చారు.

గులాబీ దళంలోకి జోరుగా వలసలు

- బీఆర్ఎస్‌లోకి భారీగా వాల్మీకులు
- కండువా కప్పి ఆహ్వానించిన బాసు హన్మంతు

గట్టు, ఏప్రిల్ 25 : మండలంలోని గంగిమాన్‌దొడ్డిలోని వాల్మీకులు కాంగ్రెస్‌కు రాంరాం చెప్పి గులాబీ దళంలోకి దండులా చేరారు. ఆ గ్రామంలో పెద్దఎత్తున ఉన్న వాల్మీకి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పై విసుగు చెందారు. బలిగేరలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు స్వగృహం ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వారికి గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ సద్దాల ఆంజనేయులు, నర్సింహులు, కావలి రాముడు, మెకానిక్ పరుశురాముడు, తూం నర్సింహులు, పెద్ద నర్సప్ప, నాగేశ్, చిన్న గజన్న, సద్దల ఈరన్న తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఏదో ఊహించుకుని కాంగ్రెస్‌లోకి చేరామని, అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఆ పార్టీ ఉనికినే కోల్పోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. అన్ని వర్గాల సంక్షేమం కోరుకునే బీఆర్ఎస్‌లో చేరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు అంగడి బస్వరాజు, మోనేశ్, జయసింహారెడ్డి, వెంకటేశ్, రామునాయుడు, భాస్కర్, తిమ్మప్పగౌడ్, శ్రీరాములు పాల్గొన్నారు.


కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిన వారితో బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు

గద్వాలలో పర్యటించిన టాస్క్ ప్రతినిధుల బృందం

గద్వాల అర్బన్, ఏప్రిల్ 25 : జిల్లా కేంద్రంలో చదువుకున్న యువతకు ఉద్యోగ నైపుణ్య అవకాశాలు పెంపొందించి ఉపాధి కల్పించాలని కోరుతూ ఇటివల గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసి విన్నవించారు. దీంతో మంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం తెలంగాణ అకాడమిక్ ఫర్ స్కిల్స్ డెవలప్‌మెంట్ (టాస్క్) సీఈవో శ్రీకాంత్ సిన్హా , ప్రతినిధుల బృందం గద్వాల ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసి వివరించారు. జిల్లా కేంద్రంలో మౌలిక వసతులు కల్పిస్తే ఉద్యోగ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అయితే త్వరలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని కలెక్టర్ ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, నాయకులు బాబు నాయుడు ఉన్నారు.

సీజ్ చేసిన ఇసుకకు 29న వేలం

పెబ్బేరు, ఏప్రిల్ 25: పెబ్బేరు మండలం రంగాపురం కృష్ణానది వద్ద అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను ఈనెల 29 న బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు తాసీల్దార్ డి.లక్ష్మీ తెలిపారు. బీచుపల్లికి వెళ్లే దారిలో బీబీరెడ్డి తోట సమీపంలో నాలుగు చోట్ల అనుమతి లేని ఇసుక నిల్వలు ఉండగా ఈ నెల 15వ తేదీన పోలీసులు, రెవెన్యూ సిబ్బంది గుర్తించి సీజ్ చేసినట్లు ఆమె చెప్పారు. సుమారు 225 క్యూబిక్ మీటర్లు అంటే 75 ట్రాక్టర్ల ఇసుకను కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రాక్టర్‌కు రూ.1800 చొప్పున కనీస ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఇసుకను కొనగలిగే ఆసక్తి గల వారు 29న ఉదయం 11 గంటలకు తాసీల్దారు కార్యాలయంలో జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని ఆమె సూచించారు.

సాగర సంఘం మండల కమిటీ ఎన్నిక

గోపాల్‌పేట, ఏప్రిల్ 25: మండల కేంద్రంలోని కోదండ స్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం మండల సాగర సంఘం (ఉప్పరి) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక సత్యం ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏదుట్ల గ్రామానికి చెందిన విష్ణు, ఉపాధ్యక్షులుగా అయోధ్య రాములు, సహాయ కార్యదర్శిగా చంద్రాయుడు, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాసులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సాగర సంఘం అధ్యక్షులు నాయకులు సత్యనారాయణ నాయకులు చీర్ల విష్ణు, స్వామి, జనార్ధన్, చిన రాయుడు మునీంద్ర, సత్యం, బాలస్వామి, శ్రీకాంత్, వెంకస్వామి, రామకృష్ణ, జయరాములు, కురుమూర్తి పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

అమరచింత, ఏప్రిల్ 25: మున్సిపాలిటీతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ప్రభుత్వ నిబంధలన ప్రకారం పారదర్శకంగా ఉండాలని, అలా కాకుండా అధికార పార్టీ నేతల ఒత్తిడితో అనర్హులను ఎంపిక చేస్తే సీపీఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని మండల కార్యదర్శి గోపి, అమరచింత పట్టణ కార్యదర్శి వెంకటేశ్, జిల్లా కమిటీ సభ్యులు ఆజయ్, రాజు హెచ్చరించారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఎంపిక చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేస్తుంటే ఇప్పటి వరకు మున్సిపాలిటీలోని పది వార్డుల్లో అధికారులు ఎక్కడా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కమిటీలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని సీపీఎం నేతలు హెచ్చరించారు.

మలేరియా నిర్మూలన అందరి బాధ్యత

ర్యాలీని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప

గద్వాలటౌన్, ఏప్రిల్ 25: మలేరియా నిర్మూలన అందరి బాధ్యతని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్దప్ప అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాఫిలస్ దోమలను లార్వా దశలోనే నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రజలు కూడా వారి వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. మలేరియా, చికన్‌గున్యా, డెంగీ వంటి రోగాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే తప్పనిసరి నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజు, సూపర్‌వైజర్లు, ఆశలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 25 : ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతిచెందిన ఘటన జమ్మిచేడు సమీపంలో చోటు చేసుకున్నది. గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం గద్వాల మండలంలోని లత్తిపురం గ్రామానికి చెందిన కలిమి పావని(30)తన భర్త శంకరన్నతో కలిసి గురువారం వెంకటోనిపల్లి గ్రామ సమీపంలోని ట్రాక్టర్‌లో కంకర లోడ్ చేసుకొని తిరిగి గ్రామానికి బయలుదేరింది. మార్గమధ్యన జమ్మిచేడు సమీపంలోని 9వ కాల్వ వద్ద కప్పల రాముడు పొలం సమీపంలో ట్రాక్టర్ డ్రైవర్ సురేందర్ అతివేగంగా ట్రాక్టర్ నడపడం వలన అదుపుతప్పి బోల్తాపడగా ట్రాలీలో కూర్చున్న పావని ట్రాలీడోర్ తల మీద పడి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది.మృతురాలి భర్త శంకరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

ఆర్థిక భరోసాతో మహిళలకు భద్రత

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 25: ఆర్థిక భరోసాతోనే మహిళల ఆర్థిక స్వాలంబన, భద్రత, భరోసా ఉంటుందని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం పోలీస్‌శాఖ నిధి నుంచి అందిస్తున్న ఆర్థిక భరోసాతో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఎస్పీ తన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయం పక్షాన పోక్సో , అత్యాచార కేసులో ఉన్న ఎంతో మంది బాధితులకు అన్ని రకాలుగా వారి ఆర్థిక పరిస్థితిని గుర్తుపెట్టుకొని ఆర్థిక తక్షణ సాయం అందిస్తుందన్నారు. బాధితుల నివాస ప్రాంతాలను సందర్శించి ఆర్థిక, సాంఘి కంగా వెనుకబడిన కుటుంబాలను భరోసా బాధిత సహాయం కింద రూ.5వేల నుంచి రూ.20వేల వరకు తక్షణ ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇన్‌చార్జి ఉమా మహేశ్వరరావు, ఎస్సై అంజద్, భరోసా కేంద్రం నిర్వాహకులు శిరీష, సిబ్బంది ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్

- డీఎస్పీ వెంకటేశ్వరరావు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 25 : నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం తనిఖీలు అని డీఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో సీఐలు 1, ఎస్సైలు 11 మంది, 70మంది పోలీస్ సిబ్బందితో కలిసి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట డబుల్ బెడ్రూం వద్ద కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహించి 100 ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని , నెంబర్ ప్లేట్‌లు లేని 24 బైక్‌లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కాలనీలో సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందన్నారు. కొత్తవారు ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, సీఐ కృష్ణయ్య, ఎస్సైలు హరిప్రసాద్, జలందర్‌రెడ్డి, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు , మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డ్స్ పాల్గొన్నారు.

ఇసుకను తరలిస్తే చర్యలు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 25: అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తాసీల్దార్ సుగుణ, ఎస్సై సురేశ్‌గౌడ్ హెచ్చరించారు. మండలంలోని కమాలుద్దీన్‌పూర్ గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం తాసీల్దార్ , ఎస్సైలు అక్కడికి చేరుకొని అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. ముందస్తు అనుమతి లేకుండా , ఆన్‌లైన్ బిల్లులు లేకుండా ఇసుకతో లోడెడ్ అయిన 18ట్రాక్టర్ ట్రాలీలను గుర్తించారు. ఈ విషయాన్ని పోలీస్ స్టేషన్‌కు నివేదించగా ఫిర్యాదుపై ట్రాక్టర్లను వారు పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు వారు చెప్పారు. పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల అర్బన్, ఏప్రిల్ 25 : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకంలో ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రత్యేక డీసీసీ బ్యాంకుల సమావేశం, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్‌పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల నుంచి 25,500 దరఖాస్తులు అందాయని, వాటిలో 8,000 దరఖాస్తులు సెక్టర్ల వారీగా పారదర్శకంగా స్క్రూట్నీ చేయాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతిపై మండల వారీగా సమీక్షించి పర్యవేక్షించారు. నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులను అదేశించారు. ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అధికారులు రమేశ్‌బాబు, శ్రీనివాస రావు, ఆయా శాఖ అధికారులు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దింపుకోవాలి

చిట్యాల మార్కెట్ యార్డు గోదాములను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 25 : కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా దింపుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని సోలీపూర్ గ్రామ సమీపంలో ఉన్న సింధు ట్రేడర్‌ను అదనపు కలెక్టర్‌ను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం నుంచి పంపించిన వరి ధాన్యాన్ని త్వరగా దించుకొని ట్రక్‌షిట్ పై సంతకం చేసి పంపించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా వచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సకాలంలో ఎఫ్‌సీఐకి పంపించాలని సూచించారు. అనంతరం వనపర్తి మండలం చిట్యాల మార్కెట్ యార్డు గోదాంలు సందర్శించి గోదాములకు వస్తున్న ధాన్యం త్వరగా దించుకొని లారీలను పంపించాలని ఆదేశించారు. అధికారులు ఆయన వెంట ఉన్నారు.

పారా లీగల్ వలంటీర్లతో జడ్జి సమావేశం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 25 : తెలంగాణ పారా లీగల్ వలంటీర్లతో జడ్జి వి.రజిని శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఎంపికైన పారా లీగల్ వలంటీర్లు నిత్యం ఎదుర్కొనే వివాదాలు, ప్రాథమిక హక్కులు, విధులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఆయా ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్, పారా లీగల్ సర్వీసెస్‌లు న్యాయపరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ దిశానిర్